న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న రాపోలు భాస్కర్

సైదాబాద్: న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఫ్యాక్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం పంపించారు. అనంతరం సైదాబాద్ కల్యాణ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 106 కోర్టులలో 39 వేల మంది న్యాయవాదులు విధులు నిర్వహిస్తున్నారని న్యాయవాదులపై పలు వర్గాల నుంచి రోజురోజుకు దాడులు పెచ్చుమీరుతున్నాయని అన్నారు. ఇటీవల పలు సంఘటనలలో పలువురు న్యాయవాదులు హత్యలకు గురవ్వడం ఆందోళన కలిగిస్తుందన్నారు. న్యాయవాదులపై హత్యలు దౌర్జన్యాలు పెరుగుతున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం ద్వారానే సరైన రక్షణ లభిస్తుందన్నారు.

పోచంపల్లి పాత రోడ్డును పునరుద్ధరించాలి



ఎంపీకి వివరాలు తెలుపుతున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: మన్సూరాబాద్ నుంచి ఆటోనగర్ మీదుగా ఉన్న పోచంపల్లి పాత రోడ్డు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సోమవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గతంలో ఉన్న రోడ్డును అటవీశాఖ ఆధీనంలోకి తీసుకుని రోడ్డును మూసివేశారని ఎంపీకి వివరించినట్లు తెలిపారు. మన్సూరాబాద్ ఈ రోడ్డు పునరుద్ధరణ జరిగితే జాతీయ రహదారిపై రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు. స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ అటవీశాఖ అధికారులతో ఫోన్‌లో సంప్రదించారని, పునరుద్ధరణకు చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ పేర్కొన్నారు.

దాండియా.. సందడిగా..





బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడీనగర్ డీపీఎస్ పాఠశాల సమీపంలోని మైదానంలో ఆదివారం రాత్రి నవయువ యూత్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాండియా ఆకట్టుకుంది. పరిసరాల్లోని కాలనీల నుంచి మహిళలు, యువతులు, బాలికలు దాండియాలో పాల్గొని సందడి చేశారు. –ఎల్‌బీనగర్

ప్రత్యంగిరా ఆలయంలో ప్రత్యేక పూజలు



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోలోని కుర్తాళ పీఠం వారాహీ సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీ మహా చండీ దేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి 18 రకాల విశేష అభిషేకం, అనంతరం సామూహిక కుంకుమార్చనతో పాటు హోమం నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్, విఠల్ శర్మ, సువర్ణలత, హేమంత్, అరుణ పాల్గొన్నారు.



పెద్దతోట వాగామ్రి దుర్గా మాత మండపంలో ..



శ్రీసాయినగర్‌కాలనీలో మహాచండీ అలంకరణలో..



శ్రీలలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో..



శ్రీమహా చండీదేవిగా జయదుర్గా మాత



శ్రీ ప్రత్యంగిరా దేవి దేవాలయంలో ..

విజయరూపిణి.. అభయ ప్రదాయిని

దేవీ శరన్నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని అమ్మవారి ఆలయాలు, మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఐదో రోజైన సోమవారం అమ్మవారు లలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా మండపాల్లో కొలువైన దుర్గమ్మకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. –ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



ఎస్‌కేడీనగర్‌లో ఏర్పాటు చేసిన మాత పూజలో పాల్గొన్న మధుయాష్కి గౌడ్



అమ్మవారి పూజలో పాల్గొన్న రామ్మోహన్‌గౌడ్



పూజల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



అమ్మవారి పూజల్లో సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దేవేందర్



మలక్‌పేట హరిహర క్షేత్రంలో కుంకుమార్చన



ఎన్‌జీఓఎస్ కాలనీలో దుర్గామాత వద్ద అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి



అమ్మవారి పూజల్లో పాల్గొన్న సుభాష్‌చందర్జీ, లింగాల హరిగౌడ్



మాతామైదాన్‌లో అమ్మవారిని దర్శించుకున్న సునీల్‌రెడ్డి



శ్రీచక్ర అర్చనా పూజలు నిర్వహిస్తున్న పండితులు



మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో సాముహిక కుంకుమార్చన



మూసారంబాగ్‌లో అమ్మవారి పూజల్లో భక్తులు



గజ వాహన సేవ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



దుర్గామాత పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్

మది నిండుగా..పూల పండుగ

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు వివిధ రకాల పువ్వులతో అందంగా బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలతో సందడి చేస్తున్నారు. –ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



దిల్‌సుఖ్‌నగర్ ప్రగతి డిగ్రీ కాలేజ్‌లో..



మూసారంబాగ్ శాలివాహన ఆసుపత్రి ఆధ్వర్యంలో వేడుకలు



కార్పొరేటర్ అరుణరవీందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మ



నాగోలులో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఏసీపీ కృష్ణయ్య

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.63, వంకాయ రూ.40, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.50, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.21, క్యారెట్ రూ.43, దొండ రూ.50, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.45, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.28, సొరకాయ రూ17, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.50, అర్వి రూ.37, మునగ రూ.75, చిలుకడ దుంప రూ.55, బీట్‌రూట్ రూ.25, కీర రూ.25, బీన్స్ రూ.95, క్యాప్సికమ్ రూ.70.

ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

డ్రైనేజీ సమస్యపై ప్రజావాణిలో ఫిర్యాదు

లింగోజిగూడ: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని వస్పరి పోచమ్మనగర్ కాలనీలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సోమవారం వాటర్ వర్క్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, జీఎం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వెంటనే నూతన డ్రైనేజీ లైన్లు మంజూరు చేయాలని కోరారు.

చెక్కుల పంపిణీ

మలక్‌పేట: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఆయన పంజేషాలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

భయం వద్దు..నిశ్చింతగా ఉండండి

మధుయాష్కి గౌడ్



మూసీ నివాసితులతో మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గం మూసీ పరీవాహక నివాసితుల ఇళ్లను కూల్చరని నిశ్చింతగా ఉండాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ హామీ ఇచ్చారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరకాలనీ, వెంకటసాయినగర్, వినాయక్‌నగర్ ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, చైతన్యపురి కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డితో కలిసి సోమవారం రాత్రి ఆయన పర్యటించారు. మూసీ ప్రక్షాళన సుందరీకరణలో భాగంగా మూసీ నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచిస్తుందన్నారు. నగరం లోపల మూసీ వేరు..చైతన్యపురి, కొత్తపేట, నాగోలు శివారు ప్రాంతాల్లో వేరు అన్నారు. ఇక్కడ మూసీ విశాలంగా ఉంటుందని, ఇళ్లు కోల్పోకుండా ఇళ్లు లేని వైపు ఎక్కువగా భూసేకరణ జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు. ఎలాంటి ఆందోళన చెందకుండా సంతోషంగా పండగా చేసుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ పాలనలో మున్సిపల్ మంత్రి, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే, వారి అనుచరులు నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, మూసీ పరీవాహక ప్రాంతాన్ని చెరబట్టారని ఆక్రమణలపై ఉక్కుపాదం ఖాయమని విచారణ చేసి ఆక్రమణలను కక్కిస్తామన్నారు.

రేస్‌క్లబ్ ఎవరిదో?

తరలింపు సాధ్యమేనా!



చాదర్‌ఘాట్: మలక్‌పేట రేస్‌క్లబ్ తరలించి అందులో మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టించి వారిని అన్ని విధాల ఆదుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటనతో మూసీ నిర్వాసితుల్లో ఆశలు రేకెత్తుతుండగా .. అది సాధ్యమేనా? అని మరికొందరు చర్చించుకుంటున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చంచల్‌గూడ జైలు, మలక్‌పేట రేస్‌క్లబ్‌ను తరలించి ముస్లిం మైనారిటీల కోసం చంచల్‌గూడలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించగా అది సాధ్యపడలేదు. రేస్‌క్లబ్‌లో ఐటీ టవర్‌ను నిర్మించి పాత బస్తీవాసులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతామని మాజీ ముఖ్యమంత్రి, హోంమంత్రి ప్రకటించినా అదీ కాలేదు. రేస్‌క్లబ్‌తో ప్రభుత్వానికి ఏడాదికి రూ. 300 కోట్ల ట్యాక్స్ చెల్లిస్తుండగా విస్తీర్ణం 170 ఎకరాల వరకు ఉంటుంది. ప్రపంచంలోనే ఈ రేస్‌క్లబ్‌కు ఓ గుర్తింపు ఉంది. ఇంత ప్రాధాన్యత, ప్రభుత్వానికి ఆదాయం వస్తున్న తరుణంలో ఈ క్లబ్ తరలింపు సాధ్యమా అంటూ చర్చలు జరుగుతున్నాయి. అందులో దాని నిర్మాణానికి దాదాపుగా మూడేళ్లు పడుతుంది. వందల ఎకరాలు స్థలం ప్రభుత్వం ఎక్కడ చూపిస్తోంది. తాత్కాలికంగా ముఖ్యమంత్రి ప్రకటన చేశారని మూసీ నిర్వాసితులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా ఓ పక్క నిర్వాసితుల్లో ఆశలు పుట్టుకొస్తున్నా రేస్‌క్లబ్ యాజమాన్యం మాత్రం తరలించేది లేదనే ధీమాతో ఉన్నారు.

పండగలకు ఊరెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి

హస్తినాపురం: దసరా పండుగకు ఊర్లో వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. పండగలకు ఊరెళ్లే వారు పాటించాల్సిన జాగ్రత్తల గురించి ఏర్పాటు చేసిన ప్రచార ఆటోను సోమవారం ఆయన సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు పండుగ సందర్భంగా ఊరెళ్లే వారు బంగారు, వెండి ఆభరణాలు, నగదును వెంట తీసుకెళ్లాలని లేదంటే బ్యాంక్‌లలో భద్రపర్చుకోవాలన్నారు. కాలనీల్లో గుర్తు తెలియని వారు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏడుకొండలు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

లింగోజిగూడ: ఎల్‌బీనగర్ మున్సిపాలిటీ మొదటి చైర్మన్‌గా పని చేసిన దర్పల్లి నరసింహ ఎల్‌బీనగర్‌ను అభివృద్ధిలో ముందుంచారని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. దర్పల్లి నరసింహ 5వ వర్ధంతి సందర్భంగా సరూర్‌నగర్ పోస్టాఫిస్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. నరసింహ పేదల అభ్యున్నతికి ఎంతో కృషిచేశారని, మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించడంలో తనదైనశైలిలో ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, రవి, మహిరాజు, రాహుల్, ప్రవీణ్‌రెడ్డి, కిట్టు, నాగరాజ్, సుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న పవన్‌కుమార్

నాగోలు: కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు.సోమవారం ఆయన కొత్తపేట డివిజన్ సత్యనగర్‌కాలనీ, న్యూ మారుతి నగర్, వైష్ణవినగర్, నాగేశ్వర్ నగర్‌కాలనీల్లోని సీసీ రోడ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్పొరేటర్ వెంట కాలనీవాసులు రమణ, నగేష్, నాయకులు మంచి రాజేష్, తోట మహేందర్ యాదవ్, గట్టు మహేష్ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

నాగోలు: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. కర్మన్‌ఘాట్‌కు చెందిన రాఘవేందర్‌కు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.33 వేల చెక్కును సోమవారం కొత్తపేటలో తన నివాసంలో రాఘవేందర్‌కు ఎమ్మెల్సీ అందజేశారు.

అభాగ్యులకు ఆసరాగా నిలవాలి



విద్యార్థులతో ఆరా పటేల్

నాగోలు: అభాగ్యులకు ఆసరాగా నిలువాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వాస్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ కుమారి ఆరా పటేల్ పేర్కొన్నారు. సోమవారం నాగోలులోని అమ్మా జ్యోతి అనాథాశ్రమంలోని పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు పర్యావరణపై అవగాహన సదస్సులు, మొక్కలు నాటడం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనాథాశ్రమంలోని పిల్లలకు నవరాత్రి వేడుకల్లో భాగంగా దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

మీర్‌పేట: పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు ముదిరాజ్ మహాసభ మీర్‌పేట కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం చందన చెరువు కట్టపై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎడ్ల మల్లేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధికి సాయన్న కృషి చేశారని పేర్కొన్నారు. నిజాం పాలనలో పీడిత వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు. కార్పొరేటర్లు అనిల్‌యాదవ్, సిద్దాల బీరప్ప, గజ్జెల రాంచందర్, నాయకులు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, యాదగిరి ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, రాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లోని శ్రీవిద్యటౌన్‌షిప్, 13వ డివిజన్‌లోని సుల్తాన్‌పూర్ టౌన్‌షిప్ కాలనీల్లో సీసీ, బీటీరోడ్ల పనులను సోమవారం మేయర్ పారిజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని కాలనీవాసులకు హామీనిచ్చారు. కాలనీల్లో వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు బాలునాయక్, సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.